राजभाषा खण्ड
. सं.........
तारीख.........

रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. ३ | नई दिल्ली | सोमवार | २५ जून, २००१ / आषाड, १९२३ शक | खंड १२ |
| No. 3 | New Delhi | Monday | 25th June, 2001 / Ashada, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | సోమవారము | 25 జూన్, 2001 / ఆషాడ, 1923 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసొల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కఛిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ముసల్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ముసల్మానుల వక్ఫ్‌లను శాసనమాన్యమొనర్చు చట్టము, 1913

(1913 లోని 6వ చట్టము)

(7 మార్చి, 1913)

ముసల్మానులు వారి కుటుంబములకు, బిడ్డలకు, మరియు అనువంశీయులకు
చెందునట్లు ఆస్తిని "వక్ఫ" రూపములో సెటిల్‌మెంటు చేయుటకు
హక్కులను ప్రఖ్యానము చేయుటకైన చట్టము

ముసల్మాను మతమును అవలంబించిన వ్యక్తులు తమకు, తమ కుటుంబములకు తమ బిడ్డలకు, అనువంశీయులకు చెందుచు వారందరి అనంతరము చిట్టచివర బీదల మేలుకొరకు, లేక ఇతరమైన మతవిషయక, పుణ్యప్రద లేక ధార్మిక ప్రయోజనముల కొరకు ఏర్పరచిన వక్ఫ్‌ల శాసనమాన్యతను గూర్చి సందేహములు ఏర్పడినందునను, అట్టి సందేహములను తొలగించుట ఉపయుక్తమైనందునను ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును ముసల్మానుల వక్ఫ్‌లను శాసనమాన్యమొనర్చు చట్టము, 1913 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది, 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము బి-భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుద్యమేదేని ఉన్ననే తప్ప, నిర్వచనములు.

(1) "వక్ఫ" అనగా మతవిషయక, పుణ్యప్రద లేక ధార్మికమైనదని ముసల్మాను శాసనముచే గుర్తింపబడిన ఏదేని ప్రయోజనమునకై, ముసల్మాను మతమునవలంబించిన వ్యక్తిచే శాశ్వతముగా సమర్పణ చేయబడిన ఏదేని ఆస్తి అని అర్థము.

(2) "హనఫీ ముసల్మాను" అనగా ముసల్మాను శాసనములో హనఫీ శాఖకు చెందిన మూల సూత్రములకు, సిద్ధాంతములకు అనుగుణముగా నడుచుకొను ముసల్మాను మత అనుయాయి అని అర్థము.

3. ముసల్మాను మతమును అవలంబించిన ఎవరైన వ్యక్తి, ఇతర విషయము లన్నింటిలో ముసల్మాను శాసన నిబంధనలననుసరించు వక్ఫ్‌ను, ఇతర ప్రయోజనములను కలుపుకొని ఈ క్రింది ప్రయోజనముల కొరకై ఏర్పరచుట శాసనసమ్మతమై యుండును:- కొన్ని విధముల వక్ఫ్‌లను ఏర్పరచుటకు ముసల్మానుల అధికారము.

(ఎ) పూర్ణత:గాని భాగత:గాని తన కుటుంబ లేక తన బిడ్డల లేక అనువంశీయుల పోషణ సంరక్షణల కొరకు, మరియు

(బి) వక్ఫును ఏర్పరచు వ్యక్తి హానఫీ ముసల్మాను అయినప్పుడు, తన జీవిత పర్యంతము స్వీయపోషణ సంరక్షణల కొరకు కూడను, లేక సమర్పణ చేసిన ఆస్తి యొక్క భాటకముల నుండి, లాభముల నుండి తన ఋణములను చెల్లించుట కొరకు కూడను:

అయితే, అట్టి వక్ఫ వలన మేలు చిట్టచివరకు కలుగు సందర్భములలో, బీదలకొరకు లేక శాశ్వత స్వభావము కలిగిన మతవిషయకము, పుణ్యప్రదము లేక ధార్మికము అని ముసల్మాను శాసనముచే గుర్తింపబడిన ఏదేని ఇతర ప్రయోజనము కొరకు అభివ్యక్తముగా గాని గర్భితముగా గాని ప్రత్యేకింపబడవలెను.

బీదలు మొదలగు వారికి మేలు పలుపురి అనంతరమే చెందగలదను కారణమున వక్ఫులు శాసన మాన్యత లేనివి కాకుండుట.

4. వక్ఫ ఏర్పాటు చేసిన వ్యక్తి యొక్క కుటుంబము, బిడ్డలు, లేక అనువంశీయులు నశించువరకు వక్ఫులో బీదలకొరకు గాని, శాశ్వత స్వభావము గల్గిన మతవిషయక, పుణ్యప్రద లేక ధార్మిక ప్రయోజనము కొరకు గాని ప్రత్యేకింపబడిన మేలు వారికి చెందదను కారణమున మాత్రమే అట్టి వక్ఫ ఏదియు శాసనమాన్యతలేనిదని భావింపబడరాదు.

స్థానిక మరియు శాఖీయ ఆచారమునకు వ్యావృత్తి.

5. స్థానికమైనట్టి లేక ఒక ప్రత్యేక వర్గమునకో, లేక శాఖకో చెందిన ముసల్మానులలో ప్రచలితమైయున్నట్టి ఏ ఆచారమునకైనను, వాడుకకైనను ఈ చట్టములోని దేదియు భంగము కలిగించదు.

సుభాష్ సి. జైన్,
భారత ప్రభుత్వ కార్యదర్శి.